క్లుప్తంగా

రూ.20 వేల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న సంఘం సభ్యులు

నరసన్నపేట: స్థానిక పెద్దపేటలోని భవనం వద్ద పనిచేస్తూ ప్రమాదశాత్తు మృతి చెందిన తాపీమేస్త్రీ పల్లి అప్పన్న కుటుంబానికి సంతోషి మాత భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూ.20 వేలు బుధవారం అందజేశారు. ముద్దాడ వీధిలో నివాసం ఉంటున్న అప్పన్న ఇంటికి వెళ్లి కుమార్తె మౌనికకు ఈ మొత్తం అందించారు. సంఘం అధ్యక్షుడు తర్ల లక్ష్మణరావు, కార్యదర్శి పైల రాము, సభ్యులు బోర సూర్యనారాయణ, గొల్లంగి బువ్వాజీ, వాన అప్పారావు, పలస సింహాచలం తదితరులు ఉన్నారు.

సేంద్రియ సాగుపై అవగాహన



మోహన్‌రావును సత్కరిస్తున్న గిరిజన మహిళలు, బ్రెడ్స్ సంస్థ ప్రతినిధులు

సారవకోట: మండలంలోని పద్మాపురం గ్రామంలో సేంద్రియ పద్ధతిలో సాగు విధానాన్ని పలువురు రైతులకు బ్రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. పద్మాపురం గ్రామానికి చెందిన రైతు రావాడ మోహన్‌రావు తనకున్న 24 ఎకరాలలో సేంద్రియ పద్ధతిలో కూరగాయాలు, ఆకుకూరలు, పండ్ల సాగు చేస్తున్నారు. మెళియాపుట్టి, పాతపట్నం, హిరమండలం మండలాల్లో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజన మహిళలు, రైతులు క్షేత్రస్థాయిలో పర్యటించి సాగు విధానాన్ని తెలుసుకున్నారు. మోహన్‌రావును రైతులు సన్మానించారు. బ్రెడ్స్ సంస్థ రీజనల్ కో ఆర్డినేటర్ కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన



సత్యజగన్నాథపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

హిరమండలం: మండలంలోని అక్కరాపల్లి పంచాయతీ సత్యజగన్నాథపురం గిరిజన గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పూర్వ ప్రాథమిక విద్య సక్రమంగా అందిస్తున్నారా? లేదా? అని పరిశీలించారు. హాజరు పట్టికతోపాటు పౌష్టికాహారాల పంపిణీ గురించి తెలుసుకున్నారు. ఎటువంటి లోపాలు లేకుండా కేంద్రాన్ని నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం కిట్టాలపాడు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. తహసీల్దార్ బి.మురళీమోహన్, ఐసీడీఎస్ సిబ్బంది ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం

ఆమదాలవలస రూరల్: ఆపదలో ఉన్న కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం అన్నారు. మండలంలో తొగరాం గ్రామానికి చెందిన గెడ్డాపు సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పేద కుటుంబం కావడంతో సీఎం సహాయ నిధి కింద రూ.2 లక్షల చెక్కును మృతుని భార్య రాజ్యలక్ష్మికి బుధవారం అందజేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ ఉన్నారు.

159 మందికి వైద్య పరీక్షలు



వైద్య సేవలు అందజేస్తున్న వైద్యుడు శివకుమార్

పాతపట్నం: మండలంలోని పెద్దమల్లిపురం గ్రామంలో గంగువాడ పీహెచ్‌సీ వైద్యుడు ఎస్.శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు, బాలింతలతోపాటు మంచం పట్టిన రోగులకు వైద్య సేవలు అందించారు. 159 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. మండల సచివాలయ కన్వీనర్ సూర్యం, సర్పంచ్ సత్యవతి, సచివాలయ ఉద్యోగులు, ఆశ వర్కలు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



సరుబుజ్జిలి: బూర్జ మండలం అన్నంపేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, ఇదే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ మండలంలోని అన్నంపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. వచ్చే ఏడాది జనవరి నుంచి రూ.3 వేల పింఛన్ అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం నాడు–నేడు కార్యక్రమంతోపాటు అనేక రకాలైన హామీలను నెరవేర్చిందన్నారు. సంక్షేమ రాజ్యం కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ కరణం కృష్ణమూర్తినాయుడు, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎస్.ఉదయకుమార్, మామిడివలస ఎంపీటీసీ సభ్యుడు గుమ్మడి రాంబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట..

ఎల్.ఎన్.పేట: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని పెద్దకొల్లివలసలో బుధవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఇప్పటివరకు ఆయా కుటుంబ సభ్యులు పొందిన ఆర్థిక ప్రయోజనాలను గురించి తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే సంక్షేమ పథకాలు అందజేయటం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు అండగా నిలవాలని ప్రజలను కోరారు. ప్రజలకు మాయ మాటలు చెప్పేందుకు గ్రామాలకు వస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, మండల ప్రత్యేకాహ్వానితుడు రెడ్డి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు లోచర్ల మల్లేశ్వరరావు, ముద్దాడ లక్ష్మణరావు, ఎర్ర జనార్దనరావు, బలగ గోవిందరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎల్.ఎన్.పేట: పెద్దకొల్లివలసలో సంక్షేమ పథకాల బెక్‌లెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



సారవకోట: మాట్లాడుతున్న డిప్యూటీ ఈఓ పగడాలమ్మ



హిరమండలం: శిక్షణ ఇస్తున్న ఎంఈఓ-2 షణ్ముఖరావు

సారవకోట: ప్రభుత్వ పాఠశాలల్లో చదువులో వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని టెక్కలి డివిజన్ డిప్యూటీ ఈఓ గార పగడాలమ్మ సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు ప్రభుత్వం పలు శిక్షణలు ఇస్తుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఏ-1 పరీక్ష ఫలితాలు ఎప్పటికప్పుడు విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ఎంఈఓలు ఎం.వి.రమణ, భూలక్ష్మి ఉన్నారు.

హిరమండలం: విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించాలని ఎంఈఓ-2 షణ్ముఖరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యా బోధనతోపాటు విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లో మెరుగుపరచాలన్నారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు కేశవరావు, దాలయ్య, రిసోర్స్ పర్సన్లు ధనుంజయరావు, రమేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

జలుమూరు: స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ ద్వారా విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు మరింత దోహదపడుతుందని ఎంఈఓలు మాధవరావు, ప్రసాదరావు అన్నారు. బుధవారం లింగాలవలస, శ్రీముఖలింగం పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

కుట్టు మిషన్ల పంపిణీ



కుట్టు మిషన్లతో మహిళలు

పొందూరు: మండల కేంద్రంలో ఉషా స్వావలంబన స్కూల్, ఉషా ఇంటర్నేషనల్ కంపెనీ, సిడ్బి బ్యాంక్, వాసవ్య మహిళా మండలి, బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. తొమ్మిది రోజులపాటు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న 25 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్, గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా డైరెక్టర్ కొల్లూరి శ్రీనివాసరావు, ఏపీఎం శ్యామలరావు, యూత్ క్లబ్ కోశాధికారి జి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే డీటీగా ప్రసాదరావు



ప్రసాదరావు

ఎల్.ఎన్.పేట: భూముల రీ సర్వే డీటీగా ప్రసాదరావు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం విధుల్లో చేరారు. పాలకొండ ఆర్డీఓ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రసాదరావును ఇక్కడ డీటీగా నియమించారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన కనకమహాలక్ష్మి కొవ్వాడ భూ సేకరణకు బదిలీపై వెళ్లారని తహసీల్దార్ ఆర్.అప్పలరాజు తెలిపారు.

ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ఆమదాలవలస రూరల్: మండలంలో గల యువతీ యువకులు గ్రామస్థాయిలో ఆడుదాం ఆంధ్రా అనే క్రీడలకు రెండు రకాల రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ప్రక్రియ ప్రారంభమైందని అర్హులు గల వారందరూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెలాఖరు వరకు కొనసాగుతుందన్నారు. గ్రామాల్లో 15 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు ఆన్‌లైన్ ద్వారా, గ్రామ వలంటీర్, గ్రామ సచివాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని సూచించారు. ఈ ఆడుదాం ఆంధ్రాకు గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అనర్హులని తెలిపారు. క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్ బ్యాట్మింటన్ తదితర క్రీడల్లో పాల్గొనవచ్చునని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గ్రామ సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల మధ్య తేడాను వివరించారు. అర్హులందరికీ న్యాయం జరగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్నే గెలిపించాలన్నారు. సచివాలయాల వద్ద అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. గ్రామ కూడళ్లల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: సచివాలయం-2 వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: దూసిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు



సారవకోట: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నరసన్నపేట: గోపాల పెంటలో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



పోలాకి: బెలమరపాలవలసలో సంక్షేమ లబ్ధి పత్రాలను అందజేస్తున్న నాయకులు



సరుబుజ్జిలి: తెలికిపెంటలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



జలుమూరు: అల్లాడలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు

- స్పీకర్ తమ్మినేని సీతారాం



మతలబుపేటలో తాగునీటి కుళాయిలకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: గ్రామాల్లో అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో గోనెపాడు, మతలబుపేట, చిన్న మతలబుపేట, గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా నిర్మించనున్న తాగునీటి కుళాయిలకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో తాగునీటి కుళాయిల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదిక జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకట గోపాలసత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొవిలాపు చంద్రశేఖర్, సచివాలయం మండల కో ఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్, స్థానిక నాయకులు వీరఘట్టపు కృష్ణ, మామిడి తిరుపతిరావు, బిర్లంగి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పేదలకు పట్టాభిషేకం



ఎల్.ఎన్.పేట: పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం: పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి, సబ్‌కలెక్టర్ నూరల్ కమర్

హిరమండలం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. సత్యజగన్నాథపురం, అవలంగి,కల్లట, గడియపాడు గ్రామంలో జగనన్న వ్యవసాయ భూ పట్టాల పంపిణీ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. మొత్తం 117 మందికి పట్టాలు పంపిణీ చేశారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంచి ఉద్దేశంతో పట్టాలు పంపిణీ చేసిందని.. ఆ భూముల్లో వ్యవసాయం చేసి జీవనోపాధి పొందాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీమోహన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, నాయకులు పి.నీలిమోహన్‌రావు, లుకలాపు ప్రసాద్, జి.నాగేశ్వరరావు, ఎల్.శ్రీనివాసరావు, శిమ్మ పాపయ్య రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రాధ్యానం

ఎల్.ఎన్.పేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని చోర్లంగి పంచాయతీ పాతజోగివలసలో జగనన్న-వ్యవసాయ భూమి 91 మంది లబ్ధిదారులకు బుధవారం పట్టాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, వైస్ ఎంపీపీ శివ్వాల ఇందమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, సర్పంచ్ సవర గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మిరియాపల్లిలో ఆర్బీకేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని, సచివాలయం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందుతున్నాయని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని మిరియాపల్లి గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రూ.22 లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నారన్నారు. రైతులకు పంటల బీమా, నష్ట పరిహారం, సబ్సిడీలు అందజేస్తున్నామన్నారు. రైతులకు విత్తనాల నుంచి ధాన్యం కొనుగోలు వరకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మణి

ఆమదాలవలస రూరల్: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. మండలంలోని కొరపాం గ్రామంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సును బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపాటి వివాదాలు వచ్చినా అవి కేసుల వరకు రాకుండా గ్రామస్థాయిలో పెద్దల సమక్షంలో రాజీ పడితే మంచిదన్నారు. క్షణికావేశంతో గొడవలు పడటం వల్ల విలువైన భవిష్యత్ నాశనం అవుతుందన్నారు. గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. కొరపాం గ్రామం ప్రశాంతమైనదిగా గుర్తింపు పొందిందని, ఇప్పటివరకు ఈ గ్రామంలో ఎటువంటి తగాదాలు లేకపోవడం అభినందనీయమన్నారు. అందుకే మోడల్ గ్రామంగా గుర్తించినట్లు తెలిపారు. మండలంలో ఈ గ్రామాన్ని వివాదరహితంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సి.హెచ్.రమేష్, ఎస్.గోవిందరావు, బి.మోహన్‌రావు, టి.అన్నంనాయుడు, కె.త్రినాథరావు, వి.రాజేశ్వరరావు, ఎస్.ప్రసాద్, తహసీల్దార్ గణపతిరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్వో మృతికి సంతాపం



వీఆర్వో మౌనిక చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

నరసన్నపేట: ఇటీవల శ్రీకాకుళం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెంది, అవయవ దానం చేసిన వీఆర్వో మౌనికకు నరసన్నపేట రెవెన్యూ సిబ్బంది బుధవారం ఘనంగా నివాళి అర్పించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. తహసీల్దార్ ఎ.సింహాచలం మాట్లాడుతూ వృత్తే దైవంగా భావించే మౌనిక రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధ కలిగించిందన్నారు. ఆమె మృతి చెందినా మరో నలుగురికి ప్రాణదానం చేయడం గర్వించదగిన విషయమన్నారు. డిప్యూటీ తహసీల్దార్ సరిత, వీఆర్వోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ల అప్పలనాయుడు, మండల వీఆర్వోల సంఘం ప్రతినిధులు వెంకటేశ్వరరావు, శ్రీను, త్రినాథరావు, తాతబాబు తదితరులు ఉన్నారు.